

విశాలాంధ్ర అనకాపల్లి

శనివారం 1, మార్చి 2025

నేటి నుండి ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో శనివారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె శ్రీదేవి రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపల్ కే సువర్ణ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మార్చి 1 నుండి 15 వరకు ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ పరిక్షలు జరుగుతున్నాయని నక్కపల్లి ప్రభుత్వ కళాశాల నుండి 446 మంది ఏపీ రెసిడెన్షియల్ కళాశాల లో 594 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. విద్యార్థులు సమయపాలన పాటించి ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలియజేశారు.

టైలర్ల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలి

చేతివృత్తి ఆధారంగా జీవిస్తున్న దర్జీలకు పూర్వవైభవం రావాలి

విశాలాంధ్ర-మునగపాక: చేతివృత్తి ఆధారంగా జీవిస్తున్న దర్జీలకు ప్రభుత్వ పరంగా ప్రోత్సాహాన్ని అందించి ఆదుకోవాలని వీరభద్ర టైలర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.ప్రపంచ టైలర్స్‌డే సందర్భంగా మండలంలోని గవర్ల అనకాపల్లిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సంఘం గౌరవ అధ్యక్షుడు టి సిరసపల్లి సర్పంచ్ మద్దాల నాగ అప్పారావు, వ్యవస్థాపక అధ్యక్షుడు ఆళ్ల వెంకటరావు మాట్లాడుతూ చేతివృత్తిపైనే ఆధారపడిన టైలర్లు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు.రెడీమేడ్ వస్త్ర ప్రపంచం మార్కెట్‌లోకి వచ్చాక టైలర్లు మరింత కష్టాల్లోకి వెళ్లారని ఇటువంటి సమయంలో ప్రభుత్వం ఆర్థిక భరోసాన్ని కల్పించే మార్గాన్ని చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెంటకోట శివాజీ, అప్పికొండ శివ, కాండ్రేగుల వెంకటలక్ష్మి, పాలమరశెట్టి శారద, అంగులూరి శ్రీనివాస్, ద్రాక్షారపు రామకృష్ణ, వానపల్లి వెంకట అప్పారావు, పెంటకోట రామ జోగినాయుడు, అప్పికొండ రామచంద్రరావు, దాడి శ్రీనివాస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కంఠం రిజిస్ట్రేషన్ జరిగేటట్టు చూడాలి

విశాలాంధ్ర-నక్కపల్లి : గత కొంతకాలంగా నక్కపల్లి సర్వేనెంబర్ 237/2 ఉప్మాక సర్వే నెంబరు 112లో ఇల్లు స్థలాలు రిజిస్ట్రేషన్ నిలుపుదల కావడంతో ఇబ్బందులు పడుతున్నామని అధికారులు నిషేధిత జాబితా నుండి తొలగించి రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలని నక్కపల్లి వైస్ ఎంపీపీ వీసం నానాజీ ఉపమాక ఎంపీటీసీ కొల్లాటి పార్వతి తదితరులు స్థానిక సబ్ రిజిస్ట్రారు చిన్న నరసింహమూర్తి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా నక్కపల్లి సర్వేనెంబర్ 237/2 ఉన్న ఇల్లు స్థలాలు రిజిస్ట్రేషన్ ఇబ్బందులు పడుతున్నారని దీనిపై గతంలో అధికారులు విన్నవించుకున్నామని అన్నారు. ఉపమాక సర్వే నెంబరు 112 ఎండోమెంట్ నిషేధిత జాబితాలో నమోదు కావడంతో ఎటువంటి రిజిస్ట్రేషన్ జరగట్లేదని దీనివల్ల ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. తక్షణమే ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నక్కపల్లి సర్వేనెంబర్ 237/2 ఉప్మాక సర్వే నెంబరు 112 లో రిజిస్ట్రేషన్లు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లాడు కొండబాబు మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి హరిబాబు కొల్లాటి బుజ్జి తదితరులు ఉన్నారు.

2న 'ఏపీ పోలీస్ కానిస్టేబుల్ మెయిన్స్' టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర-అనకాపల్లి : శ్రీ గౌరీ గ్రంథాలయంలో మార్చి 2న ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ప్రముఖ పోటీపరీక్షల శిక్షణా కేంద్రం శ్రీధర్ సీసీఇ ఆధ్వర్యంలో 'ఏపీ పోలీస్ కానిస్టేబుల్ మెయిన్స్' టాలెంట్ టెస్ట్ జరగనున్నదని శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనదలిచిన విద్యార్థులు %https://forms.gle/UQtJfX9XpEsJhL3o%6 లింక్‌ను క్లిక్ చేసి తమ పేర్లను ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టాలెంట్ టెస్ట్ విజేతలలకు మొదటి బహుమతిగా రూ. 10,116, రెండు, మూడు బహుమతులకు రూ. 5,116, రూ. 3,116, నాలుగు నుంచి 10 బహుతులకు రూ. 1,116 చొప్పున అందజేస్తారు. అదే విధంగా ప్రోత్సాహక బహుమతులు కూడా ఉంటాయన్నారు. వివరాలకు 9326688899 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని కాండ్రేగుల వెంకటరమణ ఆ ప్రకటనలో తెలిపారు.

గ్రామ అభివృద్ధికి సహకరించండి : హెటిరో యాజమాన్యానికి వినతి

విశాలాంధ్ర-నక్కపల్లి : నక్కపల్లి గ్రామ అభివృద్ధికి సహకరించాలని మరమ్మతులు గురైన రోడ్లను సిఎస్ఆర్ నిధులు నుండి సిమెంట్ రోడ్లు వేయాలని వైస్ ఎంపీపీ వీసం నానాజీ హెటిరో ప్రతినిధులు సుబ్బారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ వీసం నానాజీ మాట్లాడుతూ నక్కపల్లి గ్రామంలో పలు వీధులలో రోడ్లు మరమ్మతులు గురయ్యాయని దీనివల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని తమ కంపెనీలో నక్కపల్లి గ్రామం నుంచే అనేకమంది కార్మికులు పనిచేస్తున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని నక్కపల్లి గ్రామాభివృద్ధికి సహకరించి సిఎస్ఆర్ నిధులనుండి రోడ్లు మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గొడుగుల బంగారురాజు తదితరులు పాల్గొన్నారు.

భూమి కాలువ పైపనులకు నిధుల మంజూరుకు కృషి

విశాలాంధ్ర-పాయకరావుపేట : భూమి కాలువపై జరగవలసిన అభివృద్ధి పనులను ఇరిగేషన్ డిఈ ఎస్.జగదీశ్వరరావు పరిశీలించారు. భూమి కాలువపై ఇరిగేషన్ అధికారుల సీతకన్ను అనే వార్త ఇటీవల విశాలాంధ్రలో ప్రచురితమైంది. దీనిపై భూమి కాలువ చైర్మన్ గెడ్డం చలపతిరావు (చైతన్య), డైరెక్టర్లు కలిసి భూమి కాలువకు నిధులు మంజూరు కాకపోవడంపై ఇరిగేషన్ ఏఈ శ్రీరామమూర్తిని నిలదీశారు. దీనిపై తాను ఆలస్యంగానే నిధులు మంజూరుకు ప్రతిపాదనలకు పంపినట్లు లిఖిత పూర్వకంగా ఏఈ శ్రీరామమూర్తి సమాధానం ఇచ్చారు. దీనిపై ఇరిగేషన్ డీఈ జగదీశ్వరరావు భూమి కాలువపై జరగవలసిన పనులను పరిశీలించారు. కాలువపై 18గేట్లు అవసరంగా గుర్తించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరు చేయించి, అభివృద్ధి పనులు చేయిస్తానని డీఈ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో భూమి కాలువ చైర్మన్ గెడ్డం చైతన్య, వైస్ చైర్మన్ పైలా నూకయ్యనాయుడు, పల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

భగవాన్ శ్రీసత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర-మునగపాక : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రేమ తరుణ్ జాతీయస్థాయిలో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మునగపాక మండలం పాటిపల్లి గ్రామంలో ఉన్న కేజీబీవీ స్కూల్లో సుమారుగా 50 మొక్కలు శుక్రవారం నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి అప్పలనాయుడు, శివ గణేష్, జిల్లా గ్రామ సేవ ఇన్చార్జి మౌళి ఎస్.పెద్ద రమణ, శేఖర్ పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

తడిచెత్త - పొడి చెత్తపై అవగాహన

విశాలాంధ్ర-పాయకరావుపేట : పట్టణంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో తడి చెత్త, పొడి చెత్తపై పంచాయతీ కార్యదర్శులకు, క్లాప్ మిత్రలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్గించారు. చెత్తను వర్మికంపోస్టుగా తయారు చేయడంపై శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ జయప్రకాశరావు, ఈఓపీఆర్‌డి సీహెచ్ చంద్రశేఖరరావు, పంచాయతీ కార్యదర్శులు అప్పల శివరాం, వై.సత్యనారాయణ, అప్పలాచారి, నాయుడు, సత్యనారాయణ, కొండరావు, దుర్గాప్రసాద్, హైమావతి, నాగమణి, రాజేశ్వరి, సుమతి, సునీత, రమేష్, దీన కుమారి, వీరకృష్ణ, మురళి, భీమరాజు, మల్లిఖార్జునాచారి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు

విశాలాంధ్ర-సబ్బవరం : ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 1 వ తేదీ నుండి ప్రారంభం కానున్నయని, పగడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వ జూనియర్ కాలేజీ చీఫ్ సూపరింటెండెంట్ పి. సుభాషిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి నెల ఒకటి నుండి 15వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ పబ్లిక్ పరీక్షలకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా కే.వీ రాధిక ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో పది రూములను అన్ని మౌలిక వసతులతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రతి రూములో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆన్లైన్లో అనకాపల్లి జిల్లా కేంద్రం కు, రాష్ట్ర కేంద్రం విజయవాడకు అనుసంధానం చేసినట్లు తెలిపారు. ప్రతి రూము కు త్రాగునీరు, ఫ్యాన్లు, లైట్లు,విద్యార్థులు కూర్చునేందుకు బెంచీలు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కాలేజీ గేట్ వద్ద ప్రతి విద్యార్థి ని చెక్ చేసి పరీక్ష కేంద్రంలోనికి పంపడం జరుగుతుందని అన్నారు. మాల్ ప్రాక్టీస్ కు, మాస్ కాఫీయింగ్ కు ఎటువంటి అవకాశం లేకుండా పక్కా ఏర్పాట్లు చేశామన్నారు. ఇంటర్ ఫస్టియర్ 306 మంది, ఇంటర్ సెకండియర్ కు 323 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని అన్నారు. అలాగే మొబైల్ ఫోన్లు, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబోమని అన్నారు. అలాగే వికలాంగ విద్యార్థులకు ప్రత్యేక రూము ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అలాగే ఏపీఎస్ డబ్ల్యూ ఆర్ జూనియర్ కాలేజ్ లో పరీక్ష కేంద్రంలో ఇంటర్ ఫస్టియర్ 278 మంది ఇంటర్ సెకండ్ ఇయర్231 మంది ప్రైవేటుగా 39 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఎన్. రామకృష్ణ తెలిపారు. అలాగే డిపార్ట్మెంటల్ ఆఫీసరుగా జే.ఎన్.ఎన్ ప్రభ ను నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో మహిళా పోలీసులు ,వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. పరీక్ష కేంద్రంలో అన్ని మౌలిక వసతులతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

యలమంచిలి : నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు యలమంచిలి పట్నంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొక్కిరాపల్లి బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ రెండు పరీక్ష కేంద్రాల్లోనూ మొదటి సంవత్సరం 1021 మంది, ద్వితీయ సంవత్సరం 1006 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ జూనియర్ లో సీసీ కెమెరాలు మెగా మాటున పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని ప్రిన్సిపాల్ ఎం విజయ్ కుమార్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు, త్రాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశామని అదేవిధంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8.30 గంటల్లోగా తర్వాత పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, 9.00 గంటల తర్వాత అనుమతించబడరని తెలిపారు.

అసకపల్లి పంచాయతీలో పెచ్చు మీరిపోతున్న భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలు

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని అసకపల్లి పంచాయతీలో భూకబ్జాలు పెచ్చు మీరిపోతున్నాయి. అలాగే అక్రమ నిర్మాణాలు కూడా హద్దు,అదుపు లేకుండా జరుగుతున్నాయి. అయితే సర్వేనెంబర్ 87 లో 5 కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆ పంచాయతీ అధికార ప్రజాప్రతినిధి, విఆర్ఓ కను సన్నల్లో కబ్జాకు గురికావడమే కాకుండా,అక్రమంగా నిర్మాణాలు చేసి పునాదులు నిర్మించారు.ఈ ప్రభుత్వ స్థలంలో ఆ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి షెడ్డు నిర్మించాడు, విశాఖకు చెందిన ఇద్దరు వ్యక్తులు పునాదులు నిర్మించారు. అలాగే అసకపల్లి సర్వేనెంబర్1 లో సుమారు నాలుగు కోట్లు విలువైన ఎకరా భూమిలో ఒక వ్యక్తి ఇల్లు నిర్మిస్తున్నాడు. అలాగే సర్వేనెంబర్1 లో రాత్రిపూట పెద్ద ఎత్తున గ్రావెల్ క్వారీ కూడా నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ రెవిన్యూ అధికారులు చూసీచూడనట్లుగా మీన మేషాలు లెక్కిస్తున్నారు. గ్రామస్తులు తక్షణమే ప్రభుత్వ భూములను కాపాడాలని, భూకబ్జాలను తొలగించి అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని అదపా గణేష్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు అధికారులు పట్టించుకోలేదని వాపోయారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ఆసకపల్లి పంచాయతీలో భూ కబ్జాలపై, అక్రమ నిర్మాణాలపై దర్యాప్తు చేసి తక్షణమే తొలగించాలని కోరుచున్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అసకపల్లి పంచాయతీలో భూకబ్జాలు,అక్రమ నిర్మాణాలు, అవినీతిపై దృష్టి సారించి దర్యాప్తు జరిపి దానికి బాధ్యులైన ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరుచున్నారు.

ఫలించిన 'కొణతాల' ప్రయత్నం

- రాష్ట్ర పండుగగా నూకాంబిక జాతర
- జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ రామ్‌కి



విశాలాంధ్ర-అనకాపల్లి : చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారు.. నాన్నుడి ధోరణి, సమస్యల నుంచి తప్పించుకునే నైజం ఆయనకు ఏనాడు లేదు. ఎన్నికల హామీలో భాగంగా ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు, అనేక రాష్ట్రాల ప్రజలు ఇష్టంగా భావించి దర్శించుకునే ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ నూకాంబిక అమ్మవారి జాతరను రాష్ట్ర జాతరగా చేయడానికి పూర్తిస్థాయిలో ప్రయత్నాలు చేస్తానని హామీ ఇచ్చి ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో కూడా చెప్పించి నేడు ఆ హామీకి న్యాయం చేస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మౌలిక ఆదేశాలతో ఆయన కార్యదర్శి దేవాదాయ శాఖ కమిషనర్ కు లేఖ పంపుతూ నూకాంబిక అమ్మవారి పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించే జీవోను తయారు చేయమని పంపించడం వెనుక మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చేసిన కృషి, ప్రయత్నం మరువలేనిదని కూటమి పార్టీల నాయకులతోపాటు ప్రజలు సైతం మెచ్చుకుంటున్నారు. అమ్మవారి పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలని ఇప్పటికే అనేకమార్లు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కొణతాల వినతి పత్రాల రూపంలో అభ్యర్థించారు. అయితే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శుక్రవారం మరో మారు ముఖ్యమంత్రికి విజ్ఞాపన చేయగా వెంటనే స్పందించిన సీఎం తన కార్యదర్శిని పిలిపించి జాతర గుర్తింపు పై త్వరితగతిన ఫైల్ సిద్ధం చేయాలని ఆదేశాలు ఇవ్వడం కొణతాల ప్రయత్నాలకు ఫలితం వచ్చినట్లు అయిందని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇదే విషయంపై శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ మాట్లాడుతూ. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రయత్నించి విజయం సాధిస్తారని అందుకు అనుగుణంగానే అమ్మవారి జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించారని తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం త్వరలోనే జీవో కూడా విడుదల చేస్తుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థాన మాజీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), దూలం గోపి, తాడి రామకృష్ణ, మంగేశ్వరరావు, అప్పికొండ గణేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ గణపతి భ్రమరాంబిక సమేత మల్లిఖార్జున స్వామి ఆలయం మొదటి వార్షికోత్సవం

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని పెదనాయుడుపాలెం శివారు గణపతినగరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ గణపతి భ్రమరాంబిక సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయం మొదటి వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.ఈ ఆలయ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి, పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్ , మాజీ వికెపిసిపిఐఆర్ చైర్ పర్సన్, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు.అనంతరం కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ భక్తి ప్రతీ ఒక్కరిలో మంచి మనసుతో ఉంటూ ప్రతీ ఒక్కరు ద్వేష భావజాలకు పోకుండా ఉంటే ఆ భగవంతుడే ప్రతీ ఒక్కరిలో తోడుగా ఉంటారని కొనియాడారు.అలాగే ఆ దేవ దేవుడు గణపతి భ్రమరాంబిక సమేత మల్లిఖార్జునస్వామి వారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలు అందరు పై ఉండి అందరు సుఖ సంతోషాలుతో ఉండాలని కోరారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గండి దేముడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ దెడ్డం ప్రసాద్ , ఉప సర్పంచ్ మండల లక్ష్మణ ,మాజీ సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనివాసరావు ,మాజీ ఉప సర్పంచ్ సబ్బవరపు నాగేంద్ర , వార్డ్ మెంబర్లు రామకృష్ణ , శివ , కిల్లి వెంకట సత్యనారాయణ, గోవింద్, సబ్బవరపు సత్యనారాయణ, సబ్బవరపు నాగభూషణం, సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి) ,సిరపరపు వాసు, ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి గ్రామ ఎంపికపై సమావేశం

విశాలాంధ్ర-రాంబిల్లి : మండలంలో గల మహిళా మండలి సంఘాల కార్యాలయంలో శుక్రవారం కాన్ఫరెన్స్ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయాధికారి సుమంత తెలిపారు.సమావేశ ముఖ్య ఉద్దేశ్యంగా రైతులు ఎటువంటి రసాయనాలు లేకుండా సహజసిద్ధంగా లభ్యమయ్యే పశువుల ఎరువు, నాటు ఆవు మూత్రం,వేప, జిల్లేడు, తూటికాడ ఆకుల కషాయాలనుపయోగించి పూర్తిగా 100 శాతం ప్రకృతి వ్యవసాయం చేయుటకు గ్రామం ఎంపికకై సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఎం పద్మ,సిసి లు, ఎమ్ఐఎస్‌ఓబీలు, విఓఏలు స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఎపి సి ఎన్ ఎఫ్ సిబ్బంది యూనిట్ ఇంచార్జీ ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి రూ.50,116 విరాళం

విశాలాంధ్ర-సబ్బవరం : మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి సబ్బవరం గ్రామానికి చెందిన పండూరి ప్రసాద్ కుమారుడు చైతన్య రూ. 50,116 ఆర్థిక సహాయం శుక్రవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా పండూరి ప్రసాద్, చైతన్యలకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల రమణ, గెడ్డం కృష్ణ, దంగేటి నాని, దంగేటి ప్రకాష్, కోరాడ శ్రీనివాసరావు, చింతల శ్రీను, ముర్రి కనకరాజు, జగ్గారావు, బర్ల నారాయణ, ఆలయ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

బలిఘట్టం శివాలయం వద్ద మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-నర్సీపట్నం : శ్రీశ్రీశ్రీ బాల మార్కండేయ సంఘం వారి ఆధ్వర్యంలో మహా శివరాత్రి బూది స్నానాలని పురస్కరించుకుని శ్రీ బ్రహ్మ లింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద మజ్జిగ, టిఫిన్స్ పంపిణీ చేశారు . ఉదయం 9 గం?ల నుంచిఉత్తర వాహినికి వెళ్ళే మార్గమధ్యలో మజ్జిగ మరియు పుచ్చకాయి జూస్ భక్తులకు అందజేశారు. ప్రతీ యేటా ఇటువంటి సేవ కార్యక్రమం నిర్వహించడం తృప్తి ఇస్తుందని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

పాఠశాల వద్ద పేరుకుపోయిన చెత్త

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని లింగరాజుపాలెం గ్రామం సమీపంలో ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికల ఆశ్రమ పాఠశాల వద్ద చెత్తాచెదారం పేరుకుపోయింది. పాఠశాల సమీపంలో ఉన్న గొయ్యిలో నీరు చేరడం అంతేకాకుండా చెత్త చెదరం వెయ్యడంతో దోమలతోపాటు వీధి కుక్కలు అక్కడే సంచరిస్తున్నాయి. పాఠశాల సమీపంలో ఇటువంటిది ఉండడంవల్ల అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తక్షణం వాటిని తొలగించాలని పలువురు కోరుతున్నారు.

పదవీ విరమణ చెందిన ప్రధానోపాధ్యాయురాలికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని వెంకటనగరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేసి పదవీ విరమణ చెందిన జ్ఞానేశ్వరి ని గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ఎంఈఓ కెవిన్ గాంధీ, రాష్ట్ర మత్స్యకార కార్పోరేషన్ మాజీ డైరక్టర్ చోడివిల్లి శ్రీనివాస్, చిట్టిబాబు, శ్రీకృష్ణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని పాల్తేరు గ్రామంలో ఆక్రమణలో ఉన్న 137 సర్వే నెంబరులో ఆక్రమణలో ఉన్న పంచాయతీ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని గ్రామానికి చెందిన దళితులు డిమాండ్ చేశారు. ఈమేరకు పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీఓ, డీపీఓ, కలెక్టర్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పులి లోవరాజు, చంటిబాబు, వజ్రపు ఆనంద్, పులి రాజశేఖర్, పిరుమళ్ల సత్తిబాబు, పులి శ్రీను, నీలాపు సత్తిబాబు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి టీబీ ముక్త పంచాయతీలు

విశాలాంధ్ర-అచ్యుతాపురం : మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మార్టూరు, రామన్నపాలెం ఖాజీపాలెం గ్రామపంచాయతీలను ప్రధానమంత్రి టీబి ముక్త పంచాయతీలుగా ఎంపిక చేసినట్లు జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ వైద్యాధికారి ఎం ఎస్ వి కే బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైద్యాధికారి వి.కనకా అప్పారావు, స్థానిక వైద్యాధికారిని డాక్టర్ కె శ్రావ్య, టీబీ సంబధిత లక్షణములు, పరీక్షల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వేణుగోపాల్, డిపిఎస్ రామకృష్ణ, ఎస్‌టిఎస్ ఏవి రమణ, ఎస్టిఎల్ఎస్పి పద్మజా , ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-కే కోటపాడు : మండలంలో మేడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు జి శివానంద ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ఎం.వెంకట రమణ ఎం. నారాయణమ్మల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమాన్ని ఎంఈఓ 1 సత్యనారాయణ ఎంఈఓ 2 డివిడి ప్రసాద్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ప్రాజెక్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సైన్స్ టిఎల్ఎం లు తయారు చేశారు. అదేవిధంగా సైన్స్ ప్రయోగాలను నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు విద్యార్థిని విద్యార్థులసు అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సబ్బవరం: విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి

తీయడానికి సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదపడతాయని ఎంఈఓలు ఎస్. లక్ష్మణరావు, రవీంద్రబాబు అన్నారు. మండలంలోని గుల్లేపల్లి అక్షర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవం ను శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ బి. అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలను ఎంఈఓ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్ సీ.వీ రామన్ చిత్రపటానికి వారు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన సైన్స్ నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజానికి ఉపయోగపడే సైన్స్ నమూనాలను తయారు చేశారని, పిల్లలలో ఇలాంటి సృజనాత్మకతను చిన్న తనంలోనే ప్రోత్సహించినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అలాగే విద్యార్థులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం : పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో సైన్స్ ఎక్స్పో సంబరాలు అంబరాన్ని తాకిన రీతిలో యాజమాన్యం నిర్వహించింది. విజ్ఞాన శాస్త్రంలోని వివిధ అంశాలను నమూనాల, నివేదికల రూపంలో ప్రదర్శించడానికి ఒక వేదికను రవీంద్ర భారతి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని వాక్పటిమను పరిశోధనలోని పదార్థాలు, సాధనాలు నమూనాల నేపథ్యంలో ద్వారా విజ్ఞాన శాస్త్ర పరిధిని అధ్యయనం చేయడానికి అవకాశం ఉంటుందని ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖపట్నం కృష్ణా డిగ్రీ కాలేజ్ డాక్టర్ ఎం శ్రీనివాస్ ప్రసాద్, పీహెచ్డీ ఎంఎస్సీ ఫిజిక్స్ డిపార్ట్మెంట్ అన్నారు. ప్రాజెక్టుల పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరిగి తద్వారా మిగిలిన విద్యార్థులకు కూడా భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుందని గౌరవ అతిథిగా విచ్చేసిన ఎస్ అనిల్ కుమార్ అన్నారు. శోధన,ప్రయోగాలు, ప్రతి ఆకృతీకరణ విశ్లేషణ ద్వారా మరింతగా విజ్ఞాన శాస్త్రములోని మెళకువలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల అభివృద్ధి జరుగుతుందని, భవిషత్ కాలములో విజ్ఞానశాస్రముదే అంతిమవిజయ ముగా ఉండే తరుణములో విద్యార్థులు మరింతగా రాణించి దేశ ప్రఖ్యాతిని ఇనుమ డింపజేయాలనీ, విద్యార్థులను అభినందిస్తూ ఆశీర్వదిస్తున్నానని పాఠశాలల చైర్మన్ ఎంఎస్ మణి అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని,

విద్యార్థి దశ నుండే విజ్ఞాన శాస్త్రంలోని మెలకువలను తెలుసుకుని రాణించడం ద్వారా భవిష్యత్తు అద్భుతంగా, అమోఘముగా ఉంటుందని తద్వారా దేశానికి కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని నార్తాంధ్ర జోనల్ ఇంచార్జ్ ఎన్ వెంకటేష్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కే గిరిధర్ ఉపాధ్యాయులు, డివిజన్ ఇంచార్జ్ చప్పా. గోవింద. ఏజీఎం జి వి ఎస్ ఎన్ మూర్తి గారు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు, నమూనాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

యస్.రాయవరం : మండలంలో పలు గ్రామాల్లో జాతీయ సైన్స్

దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉప్పారాపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సైన్స్ దినోత్సవ సందర్భంగా శాస్త్రవేత్తల చిత్రపటాలు ప్రదర్శించారు. అదేవిధంగా దగ్గర్లో ఉన్న చెట్లకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మురళీమోహన్ పట్నాయక్, సైన్స్ ఉపాధ్యాయులు కే .సంపత్, యర్రా చక్రవర్తి ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని స్థానిక బ్రిడ్జిటైన్స్ విద్యానికేతన్ ఇంగ్లీష్

మీడియం స్కూల్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ పునీత కరస్పాండెంట్ మథర్ ఆలీస్ అధ్వర్యంలో శుక్రవారం విజ్ఞాన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ పునీత సర్ సి.వీ.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన సైన్స్ నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో సుజనాత్మకను వెలికి తీయడానికి ఈ సైన్సు ప్రాజెక్టులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి : మండలంలో పెదజోదుగల్లం హైస్కూల్‌లో శుక్రవారం

హెచ్.ఎమ్. చోడిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు.ముందుగా రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. సైన్స్ పరిశోధనల్లో సి.వి.రామన్ చేసిన కృషిని విద్యార్థుల కు వివరించారు.చదువంటే ఇంజనీరింగ్, వైద్యవిద్య ఒక్కటేకాదని, ఆలోచించగలిగే శక్తి,సామర్థ్యం విద్యార్థిదశనుండే అలవరచుకుంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు.రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజునే జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకొంటున్నామన్నారు. ఆయన స్పెక్ట్రోగ్రఫీ అనే పరికరాన్ని తయారుచేశారని దీనిద్వారా పదార్థనిర్మాణం కాలపరిమితి,ఆకృతి తదితర అంశాలను కనుగొనవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫాల్గొన్నారు.

విశాలాంధ్ర-మాకవరపాలెం : శుక్రవారం జాతీయ విజ్ఞాన శాస్త్ర

దినోత్సవం మండలంలో ఉన్న అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించడమైనది.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిడుతూరులో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 పి ఎస్ ఎన్ మూర్తి పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని, శాస్త్రవేత్తలు గా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. పాఠశాలలో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్ సందర్శించి పిల్లలు తయారు చేసిన వివిధ ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం పిల్లలకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబ్జీ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం తామరం లో ఉన్న కృపా కమల్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ సందర్శించారు. ముఖ్యంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తయారు చేసిన వివిధ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి.

సబ్బవరం : మానవ ప్రగతికి సైన్సు మూలం అని కళాశాల ప్రిన్సిపాల్ బి.సీతాలక్ష్మి అన్నారు.మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ బి. సీతాలక్ష్మి అధ్యక్షతన కళాశాలలో సైన్స్ డిపార్ట్మెంట్స్ వారి ఆధ్వర్యంలో ఘనంగా సైన్స్‌డే ఉత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సర్ సి.వి.రామన్ చిత్రపటానికి ఆమె పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బి. సీతాలక్ష్మి దేశ అభివృద్ధిలో సైన్స్ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.శంకర్, వివిధ రకాల డిపార్ట్మెంట్ హెడ్స్ జువాలజీ ఎం.రత్నం ప్రకాష్, కెమిస్ట్రీ వి.వి

గోపాలకృష్ణ, మ్యాథమెటిక్స్ ఎమ్.వి.రామకృష్ణ, బోటనీ వై.టి రాజేష్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాయకరావుపేట : స్థానిక శ్రీప్రకాష్ అనుబంధ సంస్థ అయిన స్పేసెస్

డిగ్రీ కళాశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు సైక్వెస్ట్ పేరున ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి క్రామ్సన్ రీసెర్చ్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ విట్టల్ టి.మతాడ్, ఆంధ్రా విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ కె.వి.రమేష్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ బుద్ది, బలం, యశస్సు, ధైర్యం, నిర్భయత్వం, వృద్ధి, చురుకుతనంపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. మనిషి జీవితంలో సంపద అనేది ఆవిష్కరణ, సృజనాత్మక మీద ఆధారపడి ఉంటుందన్నారు. విద్యా జ్ఞానం కంటే నేపుణ్యాలు చాలా గొప్పవన్నారు. ఈసందర్భంగా వివిద కళాశాలల నుండి హాజరైన సుమారు 300మంది విద్యార్థుల మధ్య పోస్టర్ ప్రెజెంటేషన్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, క్విజ్, సైన్స్ ప్రాజెక్టులు తదితర అంశాలపై విద్యార్థినీ విద్యార్థులకు పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రసంశా పత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత సీహెచ్‌వికె నరసింహారావు, డాక్టర్ కంటిపూడి నరేంద్రబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామకృష్ణారెడ్డి, వివిఎస్‌బి బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట : మండలంలోని పెదరామభద్రాపురం జిల్లా పరిషత్

ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. సీవి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం కోడి శ్రీనివాసరావు, ఎల్.గంగునాయుడు, ఎన్‌విఎం అప్పారావు, ఎస్.రవికృష్ణ, ఐ.శివాజీరావు, ఆర్.దుర్గా భవాని, షేక్ రహమాన్, వై.శ్రీనివాసరావు, ఆర్.చిరంజీవి, వై.రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.